# పందిరి పాట

**"హరి హరి నారాయణ**

**ఆది నారాయణో...**

అంటూ పందిరిక్రింద చాపపై కూర్చుని పాడుతూ కథచెప్పే పాటను పందిరి పాట అంటారు. ఈ పాట శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలలో చాలా ప్రచారంలో ఉంది. ఈ పాటకు మొత్తం కళాకారులు 4 మంది ఉంటారు.

డోలక్ - 1, వంత - 1, కథచెప్పేవారు - 1, తాళం - 1 (వంత)

వీరు ఎంతో ఉత్సాహంతో నృత్యం చేస్తూ పాటపాడుతుంటారు. మధ్యలో హాస్యోక్తులులాంటి వాటితో విరామం ఏమాత్రంలేకుండా పూర్తిగా గానంమీదనే ఆధారపడతారు. అందువలన శ్రమ ఎక్కువగా ఉంటుంది. వీరు చెప్పేకథలు (1) గంగావివాహము (2) ధర్మాంగద (3) శశిరేఖాపరిణయం మొదలైనవి. వీరిని దేవుని ఉత్సవాలకు, అమ్మవారి సంబరాలకు ఎక్కువగా పిలుస్తుంటారు. యజ్ఞయాగాది కార్యక్రమములు మొదలుపెట్టే సమయంలో వీరిని తప్పక పిలిపించి కథలు చెప్పించుకుంటారు.

తప్పెటగుళ్లు వారి కార్యక్రమం ఉన్నప్పడు వీరి కార్యక్రమం కూడా ఏర్పాటుచేస్తారు. పగటిపూట కార్యక్రమం ఏర్పాటుచేసి పాడిస్తారు. గయిరమ్మ జాతరకు కూడా తప్పక వీరికార్యక్రమం ఏర్పాటుచేస్తారు. వీరికి ఈ పాట వారి తాత ముత్తాతల నుండి వంశపారంపర్యంగా వచ్చింది. ఈ పాటగాళ్లలో ఎక్కువగా వెలమకులంవారు మిగిలిన అన్నికులాలవారు కూడా ఉన్నారు. ప్రభుత్వ ప్రచార కార్యక్రమాలకు కూడా వీరి కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు.

ఈ కళ శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలలో విస్తృతంగా ఉంది.